కొచ్చేరి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నసురుల్లాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మైలారం గ్రామ శివారులో గల కొచ్చేరి మైసమ్మ ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కాకుండా వివిధ మండలాల భక్తులు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు కటుంబ సభ్యులతో కలిసి ఆలయప్రాంగణంలో సహపంక్తి భోజనాలు చేశారు. ఆలయ కమిటీ భక్తుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించింది.



నేటి నుంచి ఖిల్లా డిచ్‌పల్లి సీతారాముల బ్రహ్మోత్సవాలు

- హాజరుకానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, టీపీసీసీ అధ్యక్షుడు, పర్యాటక అభివృద్ధి చైర్మన్

7



కోరలు చాస్తున్న కల్తీ కల్లు!

- జిల్లాలో జోరుగా విక్రయాలు
- మోతాదుకు మించి రసాయనాలు
- వరుసగా రెండు రోజూ కల్లు తాగకపోతే కల్లు ప్రియుల వింత ప్రవర్తన
- వైద్య సిబ్బంది, ఆసుపత్రిలో చేరిన రోగులతో గొడవలు
- కల్లు తయారీ దారులపై ఎక్సైజ్‌శాఖ నిఘా కరువు
- కల్లుకు బానిసలవుతున్న నిరుపేదలు

• కల్లును తయారు చేస్తున్న దృశ్యాలు

కామారెడ్డిటౌన్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కల్తీ కల్లు కోరలు చాస్తోంది. ప్రజల ఆరోగ్యం ఎటుపోతే మాకేంటి అనుకుంటూ కొందరు కాసుల కోసం కక్కుర్తి పడుతున్న అక్రమార్కులు తయారు చేస్తున్న మత్తెక్కించే కల్లు తాగిన ప్రజలు ఇళ్లు గుల్లచేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛమైన చెట్ల కల్లు విక్రయం అరకొరగానే ఉంటోంది. కల్లు తక్కువ మత్తు కలిగించే మందు ఎక్కువ వేసి.. లేదంటే నిషేధిత, హానికర మత్తు పదార్థాలు కలిపి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. మోతాదుకు మించి రసాయనాలు కలుపడంతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. కల్తీ కల్లుకు బానిసైన వారు 48 గంటల లోపు అదే మత్తు కలిగించే కల్లును తాగకపోతే వింతగా ప్రవర్తిస్తున్నారు. చేతులు, కాళ్లు వణకడం, సరైన నిద్రలేక వింతగా ప్రవర్తించడం లాంటివి చేస్తున్నారు. ఇక అనుకొని ఘటనలలో, ప్రమాదాలలో గాయాలపాలై ఆసుపత్రులకు చేరినవారు మత్తు కల్లుకు బానిసలై ఉంటే.. ఇక అంతే సంగతులు. ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంటుంది. ఆసుపత్రి వైద్య సిబ్బందితో, పక్కన బెడ్లపై ఉన్న రోగులతో గొడవలు పడడం చేస్తుండడం నిత్యకృత్యంగా మారుతోంది. కల్లుకు బానిసలుగా మారి వింతగా ప్రవర్తించేవారు రోజుకు ఒక్కరైన ఆసుపత్రిలో చేరి నానా రభసచేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటుండడంతో వైద్యులు తలలు పట్టుకుంటున్నారు. జిల్లాలో ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు కనీస దృష్టిసారించకపోతే ప్రజలు పరిస్థితి ఎలా అనే వాదనలు వినిపిస్తున్నాయి.

మోతాదుకు మించి రసాయనాలతో..

నిబంధనల ప్రకారం చెట్ల నుంచి సేకరించిన కల్లు మాత్రమే విక్రయించాలి. జిల్లాలో పలు ప్రాంతాల్లో ఈత చెట్లకు సంబంధించిన వనాలు ఉన్నాయి. ఎక్సైజ్‌శాఖ నుంచి లైసెన్స్ పొందిన గీత కార్మికులు, వ్యాపారులు మాత్రమే కల్లు విక్రయించాల్సి ఉంటుంది. ఆయా ప్రాంతాల్లో గీత కార్మికులు స్వచ్ఛమైన కల్లును విక్రయిస్తుండగా మరికొందరు కల్లులో నీరు, మోతాదుకు మించి రసాయనాలతో కూడిన మత్తు పదార్థాలను కలిపి విక్రయిస్తున్నారు. డైజోఫాం, అల్ఫాజోలం, క్లోరోహైడ్రేట్ మత్తు కోసం క్లోరోఫాం, రుచికోసం సాక్రిన్, చిక్కదనం కోసం తెల్లపౌడర్, నురుగరావడానికి కుంకుడు కాయాలు నీళ్లలో కలిపి రోజు వందల లీటర్లలో కొందరు అక్రమార్కులు తయారు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా కామారెడ్డి పట్టణ, మండల, భిక్కనూరు, దోమకొండ, మాచారెడ్డి మండలాల్లో కొన్నిప్రాంతాలు, గ్రామాలతోపాటు ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలలోని ఆయా మండలాల్లో ఈ దందా జోరుగా సాగుతోంది.ఈ మండలాల్లోని ప్రజలను సైతం మత్తు కల్లు ఎక్కడ విక్రయిస్తారని అడిగితే చాలు ఇట్టే గ్రామాల పేర్లతో సహా చెప్పడంతోపాటు ఆ కల్లు తాగిన వారు చేస్తున్న వింత ప్రవర్తనను కథలు కథలుగా చెబుతున్నారంటే మత్తు కల్లు ఏ విధంగా విక్రయిస్తున్నారో సంబంధిత అధికారులు ఏ విధంగా నిఘా ఉంచారో అర్థం చేసుకోవచ్చు. నిద్రరాని వారికోసం నిద్రవచ్చేలా 0.025 ఎంజీ ట్యాబ్లెట్‌ను వైద్యులు అనేకరకాలుగా ఆలోచించి అందిస్తుంటే కొందరు కల్తీకల్లు వ్యాపారులు తమ ఇష్టం వచ్చినట్లు మత్తు మందును కలుపుతున్నారనే వాదనలు పలువురు వైద్యుల నుంచి వినిపిస్తున్నాయి.

రెండురోజులు కల్లుతాగక పోతే ఇక అంతే..

కల్లులో కలుపుతున్న రసాయన పదార్థాలను ఇతర ప్రాంతాల నుంచి రహస్యంగా తీసుకొచ్చి వినియోగిస్తున్నారు. మోతాదుకు మించి రసాయనాలు కలిపిన కల్లును తాగితే మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుందని, పిచ్చిగా ప్రవర్తిస్తారని వైద్యులు ఎప్పటి నుంచో చెప్పుకుంటూ వస్తున్నారు. ఉపాధి కోసం గల్ఫ్‌కు వెళ్తున్నవారైన లేదంటే సొంత మండలాన్ని ఒక రెండురోజులు విడిచి ఉంటేచాలు ఇక అంతేసంగతులు వింతగా ప్రవర్తిస్తూ వెంటవెళ్లిన వారిపై (తరువాయి 8వ పేజీలో..)



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నవోదయ ఎంట్రెన్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): జవహర్ నవోదయ విద్యాలయం వచ్చే విద్యాసంవత్సరానికి 9వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి నిర్వహించే ఎంట్రెన్స్ పరీక్షను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ విక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం జరిగే ఇంటర్మీడియట్ ఎంట్రెన్స్ పరీక్షకు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు, 9వ తరగతి ఎంట్రెన్స్ పరీక్షకు ఉదయం 11.15 నుంచి 1.45 నిమిషాల వరకు జరుగుతాయని తెలిపారు. మొత్తం 14 కేంద్రాల్లో పరీక్ష ఉంటుందని, ఇందులో 13 కేంద్రాలు కామారెడ్డి, ఒకటి నిజాంసాగర్‌లో ఏర్పాటుచేసినట్లు తెలిపారు. 9వ తరగతి పరీక్షకు 1,739 మంది, ఇంటర్మీడియట్‌కు 2,103 మంది హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీయంహెచ్‌వో చంద్రశేఖర్, విద్యుత్‌శాఖ ఎస్ఈ శ్రావణ్‌కుమార్, తహసీల్దార్ జనార్థన్, మున్సిపల్ కమీషనర్ రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత లేకుండా చర్యలు

• జిల్లా వ్యవసాయాధికారి తిరుమలప్రసాద్

భిక్కనూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): విండోలో ఎరువుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్ అధికారులను ఆదేశించారు. భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి విండోను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విండో ఆవరణలోని గోదాంలను పరిశీలించి ఎరువుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి అవసరం మేరకు ఎరువులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సీజన్‌కు సంబంధించి విండోకు 100 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని డీఏవో దృష్టికి విండో సీఈవో మోహన్‌గౌడ్ తీసుకురాగా.. అందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఏడీఏ అపర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దమల్లారెడ్డి విండోలో రికార్డులు పరిశీలిస్తున్న అధికారి



గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్,అధికారులు

ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదాంను, సీళ్లను పరిశీలించి గోదాములో భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్ర పరిచిని తీరును,సీసీటీవీ ద్వారా తనిఖీచేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, తహసీల్దార్ జనార్దన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, డీటీ అనిల్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

పార్టీలో పనిచేసే అందరికీ ప్రాధాన్యం

• ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): బీజేపీలో పనిచేసిన ప్రతీ ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి అన్నారు. శుక్రవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన నీలం చిన్నరాజులు బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తాచాటాలని, వార్డు సభ్యులు మొదలుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్‌లుగా గెలిచేలా ఇప్పటి నుంచే పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ప్రతీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార, నాయకులు మురళిధర్ గౌడ్, బీజేపీ జిల్లాప్రధానకార్యదర్శి నరేందర్‌రెడ్డి, తేలు శ్రీనివాస్, భరత్, నరేందర్, కడేం శ్రీకాంత్, లక్ష్మారెడ్డి, కుసుమ సురేష్, తదితరులు ఉన్నారు.

పోలీసు క్రీడాకారులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలి

• ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): పోలీసు క్రీడాకారులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని ఎస్పీ సింధూశర్మ అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ పోలీసుగేమ్స్ అండ్ స్పోర్ట్ మీట్‌లో 2 బంగారు పతకాలు, 5 రజత పతకాలు, 3 కాంస్య పతకాలు సాధించిన జిల్లాకు చెందిన పోలీసు క్రీడాకారులను అభినందించారు. జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభకనభరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించడం హర్షించదగిన విషయమని, ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. టెన్నిస్ సింగిల్స్, డబుల్స్‌లో బంగారు పతకాలు సాధించిన తిరుపతి, రెజ్లింగ్‌లో బాలరాజు, అర్చరిలో సరిచంద్, 800 మీటర్స్, 1500 మీటర్స్‌లో రాజేష్‌లు సిల్వర్ పతకాలు సాధించారు. మెన్‌డబుల్ టెన్నిస్‌లో ప్రవీణ్, మెన్ రెజ్లింగ్‌లు ప్రభు, ఖోఖోలో రాజేష్ బ్రాంజ్ మెడల్‌లు సాధించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ యాకుబ్‌రెడ్డి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ తిరుపయ్య, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌లు సంతోష్‌కుమార్, నవీన్‌కుమార్, కృష్ణ, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న ఎస్పీ సింధూశర్మ

ప్రమాదాల నివారణకు చర్యలు: ఏఎస్పీ

భిక్కనూరు, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అడిషనల్ ఎస్పీ చైతన్యరెడ్డి అన్నారు. శుక్రవారం భిక్కనూరు మండలంలో ఇటీవల జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగిన జంగంపల్లి, భిక్కనూరు, సిద్ధరామేశ్వరనగర్, బస్వాపూర్ గ్రామాల వద్ద బ్లాక్ స్పాట్‌లను గుర్తించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్‌రూల్స్ పాటించాలన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్‌లలో మాట్లాడుతూ వాహనాలు నడిపిన, లైసెన్స్ లేకపోయిన, ధృవీకరణ పత్రాలు లేకపోయినా చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో భిక్కనూరు సీఐ సంపత్, ఎస్సై ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.




సిద్ధరామేశ్వరనగర్ వద్ద బ్లాక్ స్పాట్ వద్ద పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఏఎస్పీ

కాంగ్రెస్ పార్టీ నుంచి సుభాష్‌రెడ్డి సస్పెన్షన్

- ప్రకటించిన కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ
- కాంగ్రెస్ ప్రభుత్వం, ఎల్లారెడ్డి ఎమ్మెల్యేపై వ్యతిరేకంగా వ్యాఖ్యల నేపథ్యంలో చర్యలు!

కామారెడ్డి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) / ఎల్లారెడ్డి: జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నేత వడ్డెపల్లి సుభాష్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెన్షన్ చేస్తూ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ శుక్రవారం ప్రకటించింది. గతంలో సుభాష్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాల విషయంలో, స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుపై వ్యతిరేకంగా మాట్లాడడంతో ఎమ్మెల్యే అతడిపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా సుభాష్‌రెడ్డి కాంగ్రెస్ వ్యతిరేక కార్యకలపాలు చేపడుతున్నాడనే ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు వర్గీయులు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. దీంతో క్రమశిక్షణ కమిటీ ఆ సమయంలోనే సుభాష్‌రెడ్డికి షోకాజ్ నోటీసులు జారీచేసి వివరణ కోరారు. సుభాష్‌రెడ్డి వివరణకు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సంతృప్తి చెందకపోవడంతో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఓ ప్రకటనను జారీచేశారు. దీంతో వడ్డెపల్లి సుభాష్ రెడ్డికి కాంగ్రెస్ నుంచి



సుభాష్‌రెడ్డి

సస్పెండ్ వేటు పడింది. సుభాష్‌రెడ్డి గతంలో రామారెడ్డి మండలంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సొంత పార్టీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరడం లేదని, స్థానిక ఎమ్మెల్యే తన అనుచరులపై దాడులు చేయించి కేసులు పెట్టిస్తున్నాడని ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలే ఆయన సస్పెండ్‌కు కారణమని తెలుస్తోంది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేపై బీసీల రిజర్వేషన్ తక్కువ చూపుతూ ఆ పార్టీ ఎమ్మెల్సీ నవీన్ తీవ్ర ఆరోపణలు చేశారు. సొంత పార్టీలో ఉండి కొందరు ప్రజాప్రతినిధులు సీనియర్ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం, స్థానిక ఎమ్మెల్యే, మంత్రులపై ఆరోపణలు చేస్తుండడంతో పార్టీ అధిష్ఠానం సీరియస్‌గా పరిగణించింది. ఈ నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ సమావేశం నిర్వహించడంతో పాటు రాష్ట్ర కమిటీ పార్టీ లైన్ దాటేవారిపై వేటువేయాలని నిరయం తీసుకున్నారు. దీంతో సొంత పార్టీలో ఉండి వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే నేతలపై చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగానే సుభాష్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ క్రమశిక్షణ కమిటీ ప్రకటనచేసింది. సుభాష్‌రెడ్డి సస్పెండ్‌తో ఎల్లారెడ్డిలోనే కాకుండా జిల్లాలో చర్చనీయాంశమైంది.



శిథిలావస్థలో బీసీ బాలికల వసతిగృహం

- మూడేళ్లుగా పట్టించుకోని అధికారులు, నాయకులు
- అనుక్షణం భయంతో గడుపుతున్న విద్యార్థినులు

వివరాలు 7లో....

తడిపొడి చెత్తపై అవగాహన



తడిపొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జిరాయత్‌నగర్ ప్రైమరీస్కూల్‌లో మున్సిపల్ ఆధ్వర్యంలో శుక్రవారం తడిపొడి చెత్తపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ రాజు ఆదేశాల మేరకు పాఠశాలలోని విద్యార్థులకు తడి,పొడి, హానికరమైన చెత్తపై అవగాహన కల్పించి సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నివారణ గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగేంద్రనగర్‌లో ఇంట్లో చోరీ



ఇంట్లో వస్తువులను ఎక్కడిక్కడ పారేసిన దుండగులు

ఏర్గట్ల, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి) : మండలం లోని నాగేంద్రనగర్ గ్రామంలో శుక్రవారం వేకువజామున దొంగలు ఓ ఇంటిలో చొరబడి చోరీకి పాల్పడ్డారు. ఎస్సై బీ.రాము తెలిపిన వివరాల ప్రకారం... జంగం చిన్న ముత్తెన్న అనే వ్యక్తి ఇంటి తాళాలు పగలగొట్టి దుండగులు బెడ్‌రూమ్‌లోని బీరువాలో గల బంగారు ఉంగరం, వెండి కడియాలు, నగదు వెయ్యిరూపాయలు చోరీకి పాల్పడ్డారు. జంగం ముత్తెన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్‌పై తనిఖీలు



యజమానికి జరిమానా విధిస్తున్న మున్సిపల్ అధికారులు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పలుషాప్‌లలో శుక్రవారం మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్‌పై తనిఖీలు నిర్వహించి షాప్‌యాజమానులకు జరిమానాలు విధించారు. మున్సిపల్ కమిషనర్ రాజు ఆదేశాల మేరకు పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలోని దుకాణాలు, బెకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లలో తనిఖీలు నిర్వహించి సుమారు 40 కేజీల ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకొని షాప్ యాజమానులకు రూ.8వేల జరిమానా విధించారు. తనిఖీల్లో సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, రాజయ్య, మున్సిపల్ సిబ్బంది వెంకటేష్, రవి, అక్షయ్, నర్సయ్య, రమేష్, రాము, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో వీధికుక్కల పట్టివేత



వీధికుక్కలను పట్టుకుంటున్న మున్సిపల్ సిబ్బంది

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో పలు వార్డుల్లో సంచరిస్తున్న వీధికుక్కలను శుక్రవారం మున్సిపల్ సిబ్బంది పట్టుకొని ఏబీసీ సెంటర్‌కు తరలించారు. ఇటీవల మున్సిపల్ పరిధిలో కుక్కల బెడద ఎక్కువై విపరీతంగా పెరిగిపోతున్నందున జిల్లా కేంద్రంలోని ఏబీసీ సెంటర్‌లకు కుటుంబనియంత్రణ ఆపరేషన్ తర్వాత పట్టుకున్న చోటే వదిలేస్తామని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు.

చేపూర్‌లో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



పనులను ప్రారంభిస్తున్న మాజీచైర్మన్ యాల్ల సాయిరెడ్డి

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం చేపూర్‌లో శుక్రవారం వివిధ వార్డుల్లో రూ.16లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులు, డ్రైనేజీ నిర్మాణానికి నిజాంసాగర్‌ప్రాజెక్టు మాజీచైర్మన్ యాల్ల సాయిరెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం చేపడుతున్న పనులను పూర్తి నాణ్యతతో, త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఇందూరుసాయన్న, కుస్తాపురం గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ జన్నెపల్లి గంగాధర్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, రాంసిన్, కటికే శ్రీనివాస్, శాంతి కుమార్, వినోద్, ఆరే రాజు, సాయన్న, సంజీవ్ పాల్గొన్నారు.

మాత రమాయి జయంతి

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో సామాజిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మాతరమాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉద్యమనాయకురాలు రమాయి మహాడ్ సత్యగ్రహంలో దాడికి గురైన వారిని పరామర్శించి కాలరాం మందిర్ ఉద్యమానికి సహాయమందించి ఘనురాలు అని తన పిల్లలను సామాజానికి త్యాగం చేసిన త్యాగమూర్తి అని ఆమె ఆదర్శాలను ప్రతీ కార్యకర్త అనుసరిద్దామని సామాజిక సంఘాల నాయకులు అన్నారు. కార్యక్రమంలో సామాజిక సంఘాల నాయకులు అంగరి ప్రదీప్, పింజ అశోక్, కొక్కెర భూమన్న, అర్గుల్ సురేష్, కల్పన, పరిమిత, శిల్ప, అనురాధ, పద్మిని, రాజు, వికాస్, లింగన్న, మాలాజీ, శేఖర్, చక్రధర్, నర్సయ్య, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్ : వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రమాబాయి అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత్ జైభీమ్, భారత రాజ్యాంగం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.

న్యాక్ గుర్తింపే లక్ష్యం



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

ధర్పల్లి ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): న్యాక్ (నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్) గుర్తింపే తమ లక్ష్యమని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి అన్నారు. శుక్రవారం ధర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలకృష్ణకు డిగ్రీకళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కళాశాల చుట్టు ప్రహరీ, విద్యుత్ దీకరణ, కంప్యూటరీకరణ కోసం ఆమె ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించి కలెక్టర్ దృష్టికి సమస్యలను తీసుకువెళ్ళాలని ఆయన ప్రిన్సిపాల్‌కు సూచించారు. రాబోయే విద్యా సంవత్సరంలో న్యాక్‌గుర్తింపు లక్ష్యంగా తమ అధ్యాపక సిబ్బంది పనిచేస్తున్నారని, అదే విధంగా కళాశాలలో మౌలికసౌకర్యాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసు కువెళ్తామని ఆమె చెప్పారు. కళాశాల ఆవరణ చుట్టు కంపౌండ్‌వాల్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, దీని కోసం కొటేషన్ సైతం విద్యుత్ అధికారుల వద్ద తీసుకున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎంఈవో సూచించారు. పలు సలహాలు ఇచ్చారు.

పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు

● పట్టణ సీఐ వెంకట నారాయణ

బోధన్‌రూరల్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ హెచ్చరించారు. శుక్రవారం బోధన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం రాత్రి రౌడీషీటర్ అబ్బు అతనితో పాటు మరో వ్యక్తి తాగినమైకంలో పాతబస్టాండ్ సమీపంలో వీరంగం సృష్టించారన్నారు. వారిని అదుపు చేయడానికి వెళ్లిన పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించి వారి విధులకు అటంకం కలిగించారన్నారు. ఎవరైనా పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన రౌడీషీటర్ అబ్బుతో పాటు అతనితో ఉన్న యువకుడిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఇక నుంచి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, తాగిన మైకంలో వీరంగం సృష్టించినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

బోధన్‌రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ ప్రాంతానికి చెందిన విక్టరీ దీపు(40)అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల వల్ల మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడని పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. మృతుడు ఆర్టీసీలో కండక్టర్‌గా పనిచేస్తూ ఇటీవల సస్పెండ్‌కు గురయ్యాడని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా మద్యానికి బానిసయ్యాడని, వారం రోజుల క్రితమే భార్య పుట్టింటికి వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. మృతుడి తల్లి స్వర్ణలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బోధన్ ఆసుపత్రికి తరలించామన్నారు.

నలుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

బోధన్‌రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని సాలంపాడ్ క్యాంప్, కొప్పర్తి గ్రామాల మధ్య పంటపొలాల్లో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 12 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్‌ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా పేకాట ఆడినా, పేకాట నిర్వహించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలు పేకాటకు బానిస కావద్దన్నారు. పేకాట నిర్వహించే వారి వివరాలను తమకు సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

విద్యార్థులు వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

బోధన్‌రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కుష్టు, క్షయ తదితర వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ విఠల్‌రాజ్ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ బాలికల వసతిగృహంలో విద్యార్థినులకు క్షయ, కుష్టు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్యసం రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డెన్ లలిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షను సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ విధించారు. ఆర్మూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన వాహనాల తనిఖీలో అతిగా మద్యం తాగి వాహనాలు నడిపిన ఆదిలాబాద్ జిల్లా మామిడ మండలం యుసాంగ్వి గ్రామానికి చెందిన రాజశేఖర్‌ను పోలీసులు కోర్టు హాజరుపర్చగా రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ముప్కాల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వేంపల్లిలో లబ్ధిదారులకు మంజూరైనా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను వేంపల్లి సొసైటీచైర్మన్ జక్కురాజేశ్వర్ బాధిత కుటుంబానికి అందజేశారు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు చేయించిన సీఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్ కుమార్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్టం మహేష్, జక్కు గంగాదర్, రాజ్‌కుమార్, ధనుష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన రైతు ఉత్పత్తిదారుల పరిశ్రమ డైరెక్టర్లు



మంత్రిని కలిసిన డైరెక్టర్లు

జక్రాన్‌పల్లి, ఫిబ్ర వరి7 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో జరిగిన రైతు సమ్మేళనంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును హార్టికల్చర్ వైస్‌చాన్స్‌లర్ రాజారెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపిని శుక్రవారం మనోహరాబాద్ జేఎంకేపీప డైరెక్టర్‌లు పి.తిరుపతిరెడ్డి, రైతులు కలిశారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి శాలువాతో సత్కరించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘ పరిశ్రమ ఆవశ్యకత గురించి రైతులు వారికి వివరించారు. హార్టికల్చర్ ఏడీఏ చంద్రశేఖర్‌తో రైతు ఉత్పత్తిదారుల సంఘానికి 20వేల స్క్వేర్‌ఫీట్ గోదాం మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించి టెస్కాబ్ సీఎండీని కలిసి మంజూరు చేయిస్తానని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పసుపు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు, జేఎంకేపీఎల్ డైరెక్టర్ పి.తిరుపతిరెడ్డి, రైతులు నగేష్, శ్రీధర్, చిన్నయ్య పాల్గొన్నారు.

వికలాంగుల న్యాయమైన డిమాండ్లను కేంద్రం నెరవేర్చాలి



ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తరలివెళ్తున్న వికలాంగులు

బోధన్‌రూరల్,ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): వికలాంగుల జాతీయ హక్కుల వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్ నుంచి వికలాంగులు అధిక సంఖ్యలో చలోఢిల్లీ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల గంగాధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు నెలకు 300రూపాయలు మాత్రమే పింఛన్ ఇస్తుందని, 5వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, అర్హులైన వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని, 2016చట్టం ప్రకారం ప్రతి వికలాంగుడికి ఉపాధి హామీ పథకంలో 200రోజుల పని దినాలు కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ నెల 10వ తేదిన ఉదయం 10 నుండి సాయంత్రం 5గంటల వరకు ఢిల్లీలో మహాధర్నా జరుగుతుందని, దీనికి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి వికలాంగులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారన్నారు. ఢిల్లీ తరలివెళ్లిన వారిలో గంపల శంకర్, రాంపటేల్, నాగ్‌నాథ్ పటేల్, ఎల్లయ్య, సాయిలు, చింటు, సాయినాథ్, జగన్ తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించాలి

బోధన్‌రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని సామాజిక సేవకర్త అశోక్‌రోడే, విద్యావికాస్ చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని తట్టికోట ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష అట్టలతో పాటు విద్యార్థులు రావాల్సిన జామెంట్రీ బాక్స్, ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాటి చింటు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్‌కు డాక్టరేట్ అవార్డు

మోర్తాడ్, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న పద్మకు డాక్టరేట్ వచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.పెద్దన్న తెలిపారు. పద్మకు రసాయ నశాస్త్రంలో ఫార్మ షుటికల్ కెమిస్ట్రీ విభాగంలో చేసిన పరిశోధనకు తెలంగాణ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్న, ఉపాధ్యాయ బృందం ఆమెను అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవడం ఎంతో గర్వకారణమన్నారు.

వైభవంగా దత్తాత్రేయస్వామి కల్యాణం

వేల్పూర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అమీనాపూర్ గ్రామసమీపంలో అనాఘ దత్తశ్రమంలో ఆశ్రమ నిర్వాహకులు గోపిస్వామి ఆధ్వర్యంలో రెండు రోజులుగా కొనసాగుతున్న పుష్కర కుంభాభిషేకం, శతచండీయాగం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం అవధాని సుధీర్‌శర్మ, వేదపండితుల మంత్రోచ్ఛరణాల అనాఘదేవి సమేత దత్తాత్రేయస్వామి కల్యాణం భక్తుల హర్షధ్వానాల మధ్య నిర్వహించారు. ఉదయం మహాగణపతి, కర్మణ పున్యహావచంన, చండీహవనం, జయదులు, రాష్ట్ర భృతులు, బలిప్రధాన పూర్వక పూర్ణాహుతి, పుష్కర కుంభాభిషేకం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వందలాది మంది భక్తులు హాజరై అనాఘదేవి సమేత దత్తాత్రేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

పీడీఎస్ బియ్యం పట్టుకున్న పోలీసులు

మెండోర, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలో కోడిచర్ల గ్రామ సమీపంలో పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్టు ఎస్సై నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం అర్ధరాత్రి సమయంలో జగిత్యాల నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న వాహనాన్ని తనిఖీ చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్న 38 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను పట్టుకున్నట్టు ఎస్సై వివరించారు. సివిల్‌సప్లయ్ అధికారి శ్రీనివాస్‌కు సమాచారం అందించామని, పీడీఎస్ బియ్యంను సివిల్ సప్లయ్ అధికారులు అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.



కోడిచర్ల వద్ద పీడీఎస్ బియ్యంను పట్టుకున్న పోలీసులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవీపేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లి, యంచసబ్‌స్టేషన్‌ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని ట్రాన్స్‌కో ఏడీఈ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఆయా విద్యుత్ సబ్‌స్టేషన్‌ల మరమ్మతుల్లో భాగంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని, ఈ విషయంలో వినియోగదారులు తమకు సహకరించాలని ట్రాన్స్‌కో ఏడీఈ ప్రశాంత్ రెడ్డి కోరారు.

బోధన్‌రూరల్ : బోధన్ పట్టణంలో శనివారం సబ్ స్టేషన్ మెయింటనెన్స్‌లో భాగంగా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ టౌన్ ఏఈ నాయిని కృష్ణ తెలిపారు. 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని కాలనీలకు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ప్రతి నెల రెండవ శనివారం సబ్‌స్టేషన్ మరమ్మతులు చేపట్టనున్నామన్నారు. ప్రజలకు నిరంతరం విద్యుత్ అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ టౌన్ ఏఈ నాయిని కృష్ణ ఈ సందర్భంగా కోరారు.

ఎడపల్లి : ఎడపల్లి సబ్‌డివిజన్ పరిధిలోని పలు సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎడపల్లి ఏడీఈ ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం ఎడపల్లి సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు తెలిపారు. ఎడపల్లి సబ్‌డివిజన్ పరిధిలోని బోధన్ రూర ల్‌లోని ఊట్‌పల్లి, ఏరాజ్‌పల్లి, పెగడాపల్లి, ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంపు, రెంజల్ మండలంలోని రెంజల్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు చేపడుతున్న దృష్ట్యా శనివారం మధ్యాహ్నం 3గంటల నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలపివేస్తామని ఎడపల్లి ఏడీఈ ప్రభాకర్ పేర్కొన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలి

● డీఈఈ రమేష్



పొలం బాట కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

కోటగిరి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ పంపుసెట్లకు రైతులు తప్పనిసరిగా కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్‌శాఖ టెక్నికల్ డీఈఈ రమేష్ సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఈ రమేష్ మాట్లాడుతూ రైతులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. గృహవిద్యుత్ సమస్యలు తలెత్తితే తమకు సమాచారం అందిస్తే ఒక్క రోజులో పరిష్కరిస్తామని, వ్యవసాయపరమైన విద్యుత్ సమస్యలు తలెత్తితే రెండు రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. రైతులు, గృహవినియోగదారులు టోల్‌ఫ్రీనంబర్ 1912కు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో రుద్రూర్ ఏడీ నగేష్ కుమార్, కోటగిరి ఏఈ బుజ్జిబాబు, లైన్‌ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, రాములు, లైన్‌మెన్ వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కారేగాంలో ఉచిత వైద్య శిబిరం



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

కోటగిరి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : పొతంగల్ మండలంలోని కారేగాం గ్రామంలో శుక్రవారం నరహరి రవి, సంజీవని ఆసుపత్రుల సంయుక్త ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 200 మందికి సాధారణ వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యురాలు ఇంతియాజ్ బేగం, ప్రభాకర్, గజేందర్, క్యాకప్ప, బాలు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహం కోసం భూమిపూజ



భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

వర్ని, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): వర్ని మండలం తగిలేపల్లి గ్రామంలో శుక్రవారం ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు కోసం గ్రామ ప్రజలు భూమిపూజ చేశారు. విగ్రహ దాత బక్క రాములు ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గుజ్జ శంకర్, బక్క నారాయణ, మైనస్ శ్రీధర్, బెడద శ్రీనివాస్, అల్లం సాయిలు, కాశీ పాల్గొన్నారు.

నాడాపూర్‌లో ఎరువుల గిడ్డంగి నిర్మాణానికి తీర్మానం



సమావేశమైన బినోల సొసైటీ పాలకవర్గం

నవీపేట, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాడాపూర్‌లో నూతనంగా ఎరువుల గిడ్డంగి నిర్మించడానికి బినోల సొసైటీ పాలకవర్గం సమావేశంలో తీర్మానించారు. శుక్రవారం సొసైటీ చైర్మన్ హన్మాండ్లు అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘంలో నూతనంగా సభ్యులుగా చేరడానికి పట్టాదారు పాసుపుస్తకం కలిగిన రైతులు వెయ్యిరూపాయల సభ్యత్వ రుసుమును చెల్లించి సభ్యులుగా చేరాలని తీర్మానించారు. ఈ సందర్భంగా సంఘం ఆర్థిక లావాదేవీలు, జమ, ఖర్చులు, లాభనష్టాల ఖాతా చదివి వినిపించి ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాబర్, డైరెక్టర్లు, సీఈవో రమేష్ ఉన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



నవీపేటలో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎస్‌ఐ

నవీపేట,ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): సోషల్ జస్టీస్‌ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ మేరకు శుక్రవారం నవీపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వినయ్ చేతుల మీదుగా క్యాలెండర్లను ఆవిష్కరించారు. సోషల్ జస్టీస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ సభ్యులు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎస్‌ఐ అన్నారు. కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ చైర్మన్ పండరి, రాకేష్, దేవేందర్, నర్సారెడ్డిలున్నారు.

నేటి నుంచి నాళేశ్వర్‌లో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

నవీపేట,ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): నాళేశ్వర్‌లో శనివారం నుంచి సోమవారం వరకు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ, దత్తాత్రేయ, పోచమ్మ ఆలయాల శిఖరాల ప్రతిష్ఠాపన ఉత్సవాలను నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. మూడురోజులు ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు.

పొతంగల్‌లో ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం

కోటగిరి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : పొతంగల్ మండల కేంద్రంలో సత్యమార్గం సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం పేద మహిళల కోసం ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ కొత్తపల్లి రమేష్ మాట్లాడుతూ.. మహిళలకు 40 రోజుల పాటు టైలరింగ్‌లో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫ్యాకల్టి ట్రైనర్ లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీ మృతి

వర్ని, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీనగర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ గుంటూరు కోటేశ్వర్‌రావు గురువారం గుండెపోటుతో మృతిచెందినట్లు వర్ని ఎస్‌ఐ తెలిపారు. మృతుడు గత పది సంవత్సరాలుగా మేకవెంకటేశ్వర రావు వద్ద వ్యవసాయ కూలీ పనిచేస్తున్నాడన్నారు. గురువారం పొలంలో భోజనం చేసేసమయంలో గుండెపోటుతో మరణించినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు సుబ్బారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఫటా..ఫట్...

ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

• సత్యనారాయణ, తహసీల్దార్ బీబీపేట



బీబీపేట మండలంలో అక్రమంగా ఇసుక అక్రమంగా తరలిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సత్యనారాయణ అన్నారు. ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ మరిన్ని వివరాలు వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి: మీ తహసీల్ పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి?

తహసీల్దార్: మండల తహసీల్ పరిధిలో 11 గ్రామాలు ఉన్నాయి.మాల్యాపూర్, తుజాల్‌పూర్, ఇస్సనగర్, యాడారం, జనగామ, కోనాపూర్, శేరీబీబీపేట, బీబీపేట, ఉప్పర్‌పల్లి, రాంరెడ్డిపల్లి ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: కార్యాలయంలో అధికారులు,సిబ్బంది అందరూ విధులు నిర్వహిస్తున్నారా?

తహసీల్దార్: కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పోస్ట్ ఒకటి ఖాళీగా ఉంది. మిగాత సిబ్బంది అందురూ విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: రైతులు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకుని నేరుగా వస్తున్నారా? లేకా దళారులు కార్యాలయం చుట్టూ ఉంటున్నారా?

తహసీల్దార్: కార్యాలయం ఆవరణలో ఎలాంటి వ్యక్తులు లేరు. దళారులు ఆఫీస్ దగ్గర కనిసిస్తే వారిపై కేసులు నమోదు చేస్తాం. రైతులు నేరుగా సంప్రదిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: వివిధ సర్టిఫికెట్‌లు జారీ విషయంలో చాలా రోజులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి నిజమేనా?

తహసీల్దార్: క్యాస్ట్, ఇన్‌కామ్, ఇతర సర్టిఫికెట్‌ల జారీ విషయంలో రెండు రోజుల్లో అందజేస్తున్నాం. ఎపుడైన సర్వర్ ప్రబ్లం ఉన్నపుడు మాత్రం కాస్త లేట్ అవుతుంది. డిజిటల్ సైన్ ఒక్కటే ఉన్నందున రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యాక డిజిటల్ సైన్‌తో ఆపరేటర్ ఎక్కువ సమయం కేటాయించి పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో మొత్తం సర్వే నంబర్‌లు ఎన్ని ఉన్నాయి. భూవిస్తీర్ణం ఎంత ఉంది?

తహసీల్దార్: మండలంలో మొత్తం సర్వే నంబర్‌లు 7556, భూ విస్తీర్ణం 19293.10 వరకు ఉంది. ఇందులో ఫారెస్ట్ 38.10 ఉంది.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుందా?

తహసీల్దార్: మండలంలోని 11 గ్రామాల్లో ఎక్కడ కుడా అక్రమంగా ఇసుక రవణా లేదు ఎక్కడైన అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ● (ఆంధ్రజ్యోతి, దోమకొండ(బీబీపేట)



ధ్వజ స్తంభానికి పూజలు చేస్తున్న విద్యారణ్య భారతీ స్వామి

ప్రపంచంలోనే గొప్పది..

భారత దేశ సంస్కృతి

జగద్గురు శంకరాచార్య హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతీ స్వామి



చాముండేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు

నందిపేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే భారత దేశ సాంస్కృతి గొప్పదని శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతీ స్వామి వెల్లడించారు. నందిపేట మండలంలోని చౌడమ్మ కొండూర్ గ్రామంలో చాముండేశ్వరి ఆలయ పునర్నిర్మాణం జరిగింది. శుక్రవారం ఆయన చేతుల మీదుగా విగ్రహాల ఆవిష్కరణ, ధ్వజ స్తంభం నిర్మాణం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఆలయంలో ప్రతేక పూజలు, అభిషేకాలు చేశారు. భారత దేశంలో హిందువులుగా జన్మించడం అదృష్టంగా భావించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ జగద్గురు శంకరాచార్య హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతీ స్వామీ భక్తులకు ప్రవచనాలు చేశారు. విజ్ఞానంతో కూడిన పనులు చేస్తే మనశ్శాంతి లభిస్తుందన్నారు. సెల్‌ఫోన్ చార్జీతో ఎంత శక్తి వస్తుందో, దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన సమయంలో చేసిన మంత్రాలతో ఆలయాలకు అంతే శక్తి లభిస్తుందని చెప్పారు. పూర్వ జన్మలో చేసిన పాపాలే నేడు రోగాల రూపంలో వస్తున్నాయని, ఆచారాలు సంప్రదాయాలు పాటించినప్పుడే ఫలితం దక్కుతుందని విద్యారణ్య భారతీ స్వామి చెప్పారు. మండలంలోని పలు ఆలయాలకు భక్తులు ఒంటెలు, ఏనుగులు, గుర్రాలపై వచ్చేవారని ఆయన వెల్లడించారు. గంగాజలం పవిత్రతను గురించి ఆయన భక్తులకు ఉదాహరణలతో వివరించారు. అనంతరం ప్రతీఒక్కరిని ఆయన నేరుగా ఆశీర్వాదించారు. ప్రసాద వితరణ కొసాగించారు. అనంతరం జరిగిన అన్నదానంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ మంగి రాములు మహరాజ్, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు, ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హాజరైన భక్తులు

ముస్తాబవుతున్న రాజరాజేశ్వర ఆలయం

రుద్రూర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రుద్రూర్ మండల కేంద్రంలో గల అతి పురాతనమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ సుందరీకరణ పనులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుంచి కొనసాగుతున్నాయి. అతి పురాతనమైన దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి శ్రీకారం చుట్టారు. మహా శివరాత్రి సందర్భంగా దేవాలయంలో స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.



రుద్రూర్‌లో ముస్తాబు అవుతున్న శ్రీరాజరాజేశ్వర ఆలయం



ఆర్మూర్‌లోని బీసీ బాలికల వసతి గృహం



బీసీ బాలికల వసతిగృహంలో స్లాబ్ పెచ్చులూడిన దృశ్యం



శిథిలావస్థకు చేరిన బీసీ బాలికల వసతి గృహం

శిథిలావస్థలో బీసీ బాలికల వసతిగృహం

» మూడేళ్లుగా పట్టించుకోని అధికారులు, నాయకులు » అనుక్షణం భయంతో ఉంటున్న విద్యార్థినులు



విద్యార్థినులు వెళ్లకుండా జాలిని ఏర్పాటు చేసిన దృశ్యం

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాంనగర్ బీసీ బాలికల వసతిగృహం శిథిలావస్థలోకి చేరుకొని మూడేళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడు లేడు. 1988 నవంబర్ 22లో అప్పటి ఎమ్మెల్యే ఏలేటి మహిపాల్‌రెడ్డి బాలికల వసతిగృహాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి చుట్టు పక్కల గ్రామాల నుంచి ఆర్మూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు ఉన్న విద్యార్థినులు బాలికల వసతిగృహంలో ఉండేవారు. కానీ మూడేళ్లుగా వసతిగృహాలు శిథిలావస్థకు చేరుకొని స్లాబ్ పెచ్చులు ఉడుతుంది. స్లాబ్‌లోని ఓ పక్కన పూర్తిగా పెచ్చులుడి పడడంతో ఆ పక్కకు విద్యార్థి నులు ఉండకుండా జే వైర్‌లతో ప్లాస్టిక్ జాలిలను ఏర్పాటు చేశారు. అలాగే మరో పక్క స్లాబ్ పెచ్చులు ఉండడంతో మరమ్మత్తులు చేయిం చారు. అయిన మిగతా భాగం స్లాబ్ ఎప్పుడు ఊడిపడుతుందోనని విద్యార్థినులు భయాందోళనకు గురవుతున్నారు. గత మూడేళ్లుగా వర్షాకాలం వచ్చిందంటే వేరే వసతిగృహాలకు విద్యార్థులను హాస్టల్ వార్డెన్ తీసుకు వెళ్తున్నారు. ప్రభుత్వాలు మారిన పేద విద్యార్థుల బతుకులు మారడం లేదని విద్యార్థినుల తల్లిదండ్రులు విచారం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు విద్యాకు ప్రాధాన్యత కల్పిస్తామంటు చెప్పడం తప్ప ఆచరణలో సాధ్యంకావడంలేదు. మూడేళ్లుగా వర్షానికి తడుస్తున్నా వసతి గృహం ఎప్పుడు ఏం అవుతుందో అర్థం కావడంలేదు. దీనికి తోడు వసతి గృహానికి అద్దె కోసం భవంతి లభించడం లేదు. గత ప్రభుత్వం వివిధ కులాల పంక్షన్‌హాళ్ళకు కేటాయించిన నిధులలో ఏదో ఒక కొంత భాగం విద్యార్థుల గురించి ఆలోచించి వసతిగృహాలను నిర్మిస్తే బాగుండేదని విద్యార్థినుల తల్లిదండ్రుల అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని పేద విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని వసతి గృహాన్ని నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

మమ్మల్ని పట్టించుకునే నాథుడు లేడు

● కె.నందిని, జి.లిఖిత, విద్యార్థినులు



పేద విద్యార్థులమైన మా సమస్యలను పట్టించుకునే నాయకుడు, అధికారులు లేరు. మూడేళ్లుగా ఇక్కడే ఉండి విద్యానభ్యసిస్తున్నాం, మా సమస్యలను వింటు వెళ్లిపోయే నాయకులు, అధికారులు ఉన్నారే తప్ప ఈ కాలంలో సమస్యను పరిష్కరించే వారే లేరు. ప్రభుత్వాలు మారినా పేద విద్యార్థులకు ప్రయోజనం లేదు.

ఉన్నతాధికారులకు నివేదించాం

●జయశీల, హస్టల్ వార్డెన్



వసతిగృహం స్థితిగతులపై ఉన్నతాధికారులకు నివేదించాం. వారి ఆదేశాల మేరకు వసతిగృహనికి అద్దె కోసం భవంతిని వెతుకుతున్నాం.

ఏర్గట్ల లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

» నేటి నుంచి 14 వరకు కొనసాగనున్న ఉత్సవాలు » 12న రథోత్సవం » భారీ ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు

భక్తి



ఏర్గట్లలోనిలక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం



స్వామి వారి మూల విరాట్టు



రంగులద్దుకున్న రథం

ఏర్గట్ల, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఏళ్ల చరిత్ర గల ఈ ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రతీ సంవత్సరం గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలో మధ్యలో ఉన్న ఆలయంలో కొలువైన వేంకటేశ్వరునికి భక్తులు నిత్యం పూజలు నిర్వహిస్తారు. నూతన సంవత్సరంలో సంకాంత్రి తరువాత నిర్వహించే బ్రహ్మోత్సవాలకు దూర ప్రాంతాల నుంచి అనేక మంది భక్తులు ఇక్కడకి వచ్చి వైభవంగా జరిగే ఉత్సవాల్లో పాల్గొంటారు. 490 ఏళ్ల చరిత్ర గల ఈ ఆలయాల కార్యకలాపాలు దరూరీ వంశీకులు స్వామి వారికి సేవలందిస్తున్నట్లు ఎనిమిదవతరం ఆలయ అర్చకులు దూరూరీ రజనికాంత చార్యులు తెలిపారు.

ప్రత్యేక ఆకర్షణగా రథోత్సవం

ఆర్మూర్ డివిజన్ పరిధిలోనే లింబాచల నర్సింహ స్వామి, మోర్తాడ్ వేంకటేశ్వర స్వామి రథాల మాదిరిగానే ఏర్గట్ల వేంకటేశ్వర స్వామి వారి రథం పెద్దదిగా పేరుగాంచింది. గత 60 ఏళ్ల క్రితం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎత్తయిన రథాన్ని తయారుచేయించారు. ఇటీవలే రథానికి సంబంధించి రాతి చక్రాలను తొలగించి గ్రామానికి చెందిన రాజారం నర్సయ్య దాతగా 2లక్షల 35 వేలతో దాతగా నూతన చక్రాలను తయారు చేయించారు. ఈ రథోత్సం ప్రతీ ఏటా కన్నుల పండువగా నిర్వహిస్తారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను రథంపై గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తారు. ఈ రథోత్సవాన్ని తిలకించడానికి గ్రామంతో పాటు మండలంలోని గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు.

జాతర కార్యక్రమాల వివరాలు

నేటి నుండి నుంచి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు పుణ్యాహవచనం, అంకురార్పణం, కలశస్థాపన, తీర్థప్రసాదాలు, 9వ తేదిన ఉదయం అగ్ని ప్రతిష్ఠహోమం, ధ్వజారోహణ, గరుడలగ్నం, బలిహరణం, సాయంత్రం హోమం, 10న నిత్యహోమం, సాయంత్రం ఎదురుకోళ్ళు, సాయంత్రం 6గంటల 06 నిమిషాలకు శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం సేవా కార్యక్రమలు, 11న ఉదయం నిత్యహోమం, సాయంత్రం బలిహరణం, దోపుశేర సేవ, 12న బుధవారం రాత్రి 9 గంటల 9 నిమిషాలకు రథోత్సవం జాతర, 13న అన్నప్రసాదం, 14న తెల్లవారు జామున నాగవెల్లి కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు

●ధరూరి రజినీకాంతాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు



ప్రతీ సంవత్సరం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాం. ఏళ్ల చరిత్ర గల ఈ ఆలయంలో స్వామి వారికి మా వంశీయులకు సేవలందించే భాగ్యం మాకు కలిగింది. కోరికలు తీర్చే వేంకటే శున్ని ప్రతీయేడు భక్తుల తాకిడి పెరిగింది. ఆలయం అబివృద్ధి చెంది కొత్త శోభను సంతరించుకుంది. ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం.



బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఖిల్లా డిచ్‌పల్లి రామాలయం

నేటి నుంచి ఖిల్లా డిచ్‌పల్లి సీతారాముల బ్రహ్మోత్సవాలు

•14వ తేదీ వరకు కొనసాగనున్న వేడుకలు
• హాజరుకానున్న మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు



ముస్తాబైన సీతారాముల విగ్రహాలు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): చారిత్రాత్మక ఖిల్లా డిచ్‌పల్లి రామాలయం బ్రహ్మోత్సవాలు నేటి నుంచి 14 వరకు సీతరామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మంత్రి కొండ సురేఖ, టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిలను ఆహ్వానించినట్లు ఆలయ ధర్మకర్తలి మండలి చైర్మన్ జంగం శాంతయ్య తెలిపారు. 6 రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాలకు డిచ్‌పల్లి, ఇందల్వాయి, మోపాల్ మండలంతో పాటు జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలిరానున్నారు. 8న ఏకాదశి సందర్భంగా అంకుర్పారణం, అఖండ దీపారాధన, రక్ష బంధనంతో బ్రహ్మోత్సవ పూజలు ప్రారంభమై 10న సీతారామచంద్ర స్వామి కల్యాణం, 11న బలిహరం, గరుడ సేవా, 12న రథోత్సవం, 13న జాతర, (చక్రతీర్థం), 14న నాగవెల్లి కార్యక్రమాలు జరగనున్నాయి. ఉత్సవాలు జరిగే ప్రతీరోజు భక్తులకు అన్నదానం నిర్వహించను న్నామని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జంగం శాంతయ్య పేర్కొన్నారు.



విద్యుత్ దీపాలతో రామాలయం స్వాగత తోరణం

ర్యాలీల హోరు.. నామినేషన్ల జోరు

• పట్టభద్రుల స్థానానికి 28 • ఉపాధ్యాయ స్థానానికి 2
• ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అభ్యర్థులు



నామినేషన్ పత్రాలను అందజేస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి, కుటుంబసభ్యులు

కరీంనగర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు గడువు సమీపిస్తుండడంతో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేశారు. శుక్రవారం ఒక్కరోజే పట్టభద్రుల స్థానానికి 28 మంది, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఇద్దరు మొత్తం 30 నామినేషన్లను దాఖలు చేశారు. పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోటాపోటీగా భారీ ర్యాలీగా వచ్చిన నామినేషన్లు వేయడంతో నగరంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోలాహలం కనిపించింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, మాజీ మేయర్ సునీల్‌రావుతో కలిసి మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నామినేషన్ పత్రాలను అందజేశారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, పార్టీశ్రేణులతో కలిసి మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కలెక్టరేట్‌కు చేరుకొని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి నామినేషన్ పత్రాలను అందజేశారు. స్వతంత్ర అభ్యర్థి అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పట్టభద్రులు, అభిమానులతో కలిసి ఎస్సార్‌ఆర్ కళాశాల నుంచి డప్పుచప్పుళ్ల, ఒగ్గడోలు బృందాలు, కళాకారుల ఆటపాటలతో భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకొని నామినేషన్ అందజేశారు. టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి పీఆర్‌టీయూ నాయకుడు వంగ మహేందర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులతో కలిసి ముకరంపుర పద్మనాయక నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేయగా, ట్రస్మా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు తరఫున నామినేషన్ వేయించారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కరీంనగర్‌కు చెందిన దయ్యాల ఓంప్రకాశ్, డాక్టర్ బండారి రాజ్‌కుమార్, న్యాంతాబాద్ జనార్థన్,సంకినేని మధుసూధన్‌రావు, మెక్కు హేమలత, మహ్మద్ ముస్తాక్ అలీ, మంచిర్యాల జిల్లా జన్నారం మండలం శ్రీరామ్‌నగర్‌కు చెందిన డాక్టర్ రాపాల రాజు, గౌతమినగర్‌కు చెందిన జావిద్ అహ్మద్, కోటపల్లి మండలం మల్లంపేటకు చెందిన అంగ సంపత్‌యాదవ్, మందమర్రికి చెందిన పెద్దపల్లి సత్యనారాయణ, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడకు చెందిన బక్వాడ బాలాజీ, జగిత్యాల జిల్లా కండ్లపల్లికి చెందిన చందా సాయి కుమార్, మెదక్ జిల్లా తుప్రాన్‌కు చెందిన ఎనరెల్లి సాయిబాబా, సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన దార మనోహర్, సోమ గాని నరేందర్, గరిడెపల్లి మండలం కేతవారి గూడెంకు చెందిన బడే నరసయ్య, కమలాపూర్‌కు చెందిన శనిగరపు రమేశ్‌బాబు నామినేషన్లను దాఖలు చేశారు.



మాట్లాడుతున్న మండల విద్యాధికారి వెంకటేశం

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
మెనూ ప్రకారం అందించాలి

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలో మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు చేయాలని తహసీల్దార్ మహేందర్, ఎంఈవో వెంకటేశం సూచించారు. ఎల్లారెడ్డిలో శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లోమెనూ అమలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో మెనూ అమలు చేయాలన్నారు. ఏజెన్సీ నిర్వాహకులు పరిశుభ్రత పాటించాలని సూచించారు. తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులు వినియోగించాలని ఆదేశించారు. విద్యార్థులు అస్వస్థతకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులు, ఫుడ్ సేఫ్టీ కమిటీదేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అంతంపల్లిలో కన్నుల పండువగా పెద్దమ్మ-పెద్దిరాజు కల్యాణం

భిక్కనూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంతంపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల నడుమ పెద్దమ్మ-పెద్దిరాజు కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ముందుగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలోని ప్రధానవీధుల గుండా డప్పుచప్పుళ్ల నడుమ ఊరేగించి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ముత్యాల పందిరిని అందంగా తీరొక్కపూలతో అలంకరించి అమ్మవారి కల్యాణాన్ని నిర్వహించగా మహిళలు అమ్మవారికి ఒడిబియ్యంపోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, భక్తులు, గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ సక్రమంగా చేపట్టాలి

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): నర్సరీలో మొక్కల సంరక్షణ సక్రమంగా చేపట్టాలని ఆర్డీవో ప్రభాకర్ సూచించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి నర్సరీని ఆయన శుక్రవారం పరిశీలించారు. నర్సరీలో పెరుగుతున్న మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో నాటేందుకు మొక్కలను సంసిద్ధం చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆయనతో పాటు ఎంపీడీవో ప్రకాష్, సంగమేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా రమాబాయి జయంతి

పెద్దకొడప్‌గల్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): భారతదేశ రాజ్యాంగ నిర్మాత సతీమణి రమాబాయి అంబేద్కర్ 127 జయంతిని జుక్కల్ మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేష్‌గొండ మాట్లాడుతూ అంబేద్కర్‌కు చిన్నప్పుడే రమాబాయితో వివాహం జరగగా, అంబేద్కర్ గొప్ప వ్యక్తిగా ఎదగడానికి తోడ్పాటునందించిన మహిళ రమాబాయి అని కొనియాడారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గంగరాం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్, మండల అధ్యక్షుడు పిర్దోస్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో చేపడుతున్న పనులను పరిశీలించిన ఆర్ఎం

లింగంపేట, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో గతంలో చేసిన అభివృద్ధి పనులను ఆర్ఎం జ్యోత్స్న పరిశీలించారు. బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ మూసి ఉండడానికి గల కారణాలను ఆమె కామారెడ్డి డీఎం ఇందిరను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌కు ఇరువైపుల ఉన్న ద్వారాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు ఆర్ఎంను కోరారు. ఆమె వెంట డిప్యూటీ ఆర్ఎం సరస్వతి, కామారెడ్డి డీఎం ఇందిర, కంట్రోలర్ రఫీక్‌లు ఉన్నారు.

తాగునీటి ట్యాంకులను పరిశీలించిన ఎంపీడీవో

లింగంపేట, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సురాయిపల్లి, జగదాంబతండా, పోతాయిపల్లి, కోమట్‌పల్లి, బాణాపూర్‌తండాలలో తాగునీటి ట్యాంకులను ఎంపీడీవో నరేష్, ఎంపీవో మలహరిలు పరిశీలించారు. తాగునీటి ట్యాంకులను శుభ్రం చేస్తున్నారా లేదా, క్లోరినేషన్ చేస్తున్నారా అనే విషయాలతో పాటు పైపు లైన్ లీకేజీలు, వచ్చే వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి వారు పంచాయతీ కార్యదర్శులకు సూచించినట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాను ఆన్‌లైన్ చేయాలి

బీర్కూర్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పరిశీలించి, అర్హులుగా గుర్తించిన జాబితాను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఎంపీడీవో భానుప్రకాష్ గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండల కేంద్రంలోని తన చాంబర్‌లో శుక్రవారం జీపీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఇందిరమ్మ ఇళ్ల కొత్త అప్లికేషన్లను పరిశీలించి, అర్హుల జాబితాను తయారు చేసి ఆన్‌లైన్ చేయించాలన్నారు. వేసవి కాలంలో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీరోజు ఉదయం టాక్స్‌లు కలెక్షన్ చేయడంతోపాటు ఆన్‌లైన్ చేయించాలన్నారు. పారిశుధ్య, తాగునీటి సరఫరాలో ఉత్తమ పనితీరును కనబరిచిన తిమ్మాపూర్ కార్యదర్శి శ్రీనివాస్‌ను సన్మానించారు. ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఫ్లెక్సీలను, స్టిక్కర్స్‌లను తొలగించాలని ఎంపీడీవో సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భానుప్రకాష్, ఎంపీవో మహబూబ్, ఏఈఈ, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల గురించి ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకూడదని షీ టీమ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో షీ టీమ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను ఆసరా చేసుకుని వారిని మోసగిస్తున్నారని తెలిపారు. మహిళల రక్షణ కోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా షీ టీమ్‌లను ఏర్పాటు చేసిందని తెలిపారు. మహిళలపై ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే షీ టీమ్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్‌లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

నసురుల్లాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలోని రాములగుట్ట తండాలో ఫ్రైడే డ్రై డేలో భాగంగా శుక్రవారం మండల స్పెషల్ అధికారి దయానంద్ అధికారులతో కలిసి వీధుల్లో తిరుగుతూ నిలువ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని గ్రామ ప్రజలకు సూచించారు. అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి దయానంద్, మండల అధికారి సూర్యకాంత్, పంచాయతీ సెక్రటరీ మానస, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

సదాశివనగర్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన నల్లబాయికాడి సుశీల (70) బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రంజిత్ తెలిపారు. గత కొద్దిరోజులుగా లింపోమా అనే క్యాన్సర్‌తో బాధపడుతూ జీవితంపై విరక్తి చెందిన సుశీల గురువారం రాత్రి గ్రామశివారులోని నల్లబాయికాడి రాజేందర్‌కు చెందిన బావిలో పడి ఆత్మహత్య చేసుకోగా శుక్రవారం ఉదయం మృతదేహం బయటకు తేలిందని తెలిపారు. మృతురాలి కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రవద్ద అధికారులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్



ఆక్సిజన్ పార్క్‌ను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ కిరణ్మయి

మద్నూర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల అండ్ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శుక్రవారం బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో ఉన్న రెండు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు అందజేశారు. ఒకటి పట్టభద్రుల ఓటర్ల కోసం మరోకటి ఉపాధ్యాయ ఓటర్ల కోసం ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

దరఖాస్తు చేసుకున్న ఓటర్లు పట్టభద్రులు అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి కోరారు. ఓటర్లు 417 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 49మంది 27న జరిగే పోలింగ్ రోజు తప్పకుండా ఓటువేయాలని సూచించారు. సబ్ కలెక్టర్‌తోపాటు మండల తహసీల్దార్ ఎం.డి.ముజీబ్, ఎంపీవో వెంకట నర్సయ్య, గిర్దావర్ ఎం.శంకర్ పాల్గొన్నారు.

ఆక్సిజన్ పార్క్‌ను అందుబాటులోకి తెండి

పెద్దకొడప్‌గల్: జుక్కల్ మండలకేంద్రంలో గతంలో నిర్మించిన ఆక్సిజన్ పార్క్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బాన్స్‌వాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం స్థానిక అధికారులతో కలిసి ఆక్సిజన్ పార్క్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆక్సిజన్ పార్క్ అధికారుల పర్యవేక్షణ లోపించడంతో అస్తవ్యస్తంగా తయారైందని, నీరు పెట్టే వారులేక పార్క్‌లో మొక్కలు పెరగడం లేదని, దీంతో పార్క్ ప్రజలకు పనికిరాకుండ పోయిందని పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు పార్క్ నిర్వహణ చేయడానికి ఒక మనిషిని ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకరావాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో గల స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో గల కుట్టుమిషన్లు పరిశీలించి శిక్షణ ఎలా జరుగుతుందనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాన్స్‌వాడ డీఎల్‌పీవో నాగరాజ్, తహసీల్దార్ హిమబిందు, ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ఐ రామ్‌పటేల్, ఎంపివో రాము, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

'పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమకారుడిని గెలిపించాలి'

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుడు సర్దార్ రవీందర్‌సింగ్‌ను గెలిపించాలని శాతవాహన యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక ఛైర్మన్ చెన్నమల్ల చైతన్య అన్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న పట్టభద్రులను కలిసి రవీందర్‌సింగ్‌కు అండగా నిలువాలని కోరామని తెలిపారు. కరీంనగర్‌ను స్మార్ట్ సిటీగా చేసి చిరస్మరణీయంగా ఉన్నాడని, పట్టభద్రుల కోసం రూ.రూపాయికే జీవిత ప్రమాద బీమా పథకాన్ని 5లక్షల వరకు వర్తింపజేసేలా తను ముందుకు వస్తున్నాడని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు నరేష్, రాజీవ్‌నాయక్, అశోక్ పాల్గొన్నారు.

పంటల పరిశీలన

రాజంపేట, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో యాసంగి పంట వివరాలను శుక్రవారం డీసీఎస్ యాప్ ద్వారా నమోదు చేసినట్లు ఏఈవో శిల్ప తెలిపారు. యాప్‌లో సర్వేనంబర్ లోకేషన్ ఆధారంగా ఫీల్డ్‌కి వెళ్లి పంట వివరాలను ఆన్‌లైన్ చేస్తామని అన్నారు. రైతులు తమ పంటచేన్ల వద్ద అందుబాటులో ఉండి పంటవివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామరైతులు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతివనంలో చెట్లు నరికిన వ్యక్తిపై కేసు నమోదు

గాంధారి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంపూర్ గడ్డ గ్రామంలో కొన్ని సంవత్సరాల క్రితం పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. కొన్నిరోజుల క్రితం దాదాపు 30 చెట్లు కొట్టి వేయగా విచారణ చేపట్టిన అధికారులు అదేగ్రామానికి చెందిన పిట్ల రామయ్య నరివేసినట్లుగా నిర్ధారణకు వచ్చారు. దీంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.



ఓటింగ్ నమోదుపై అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్

పోలింగ్ నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

సదాశివనగర్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): ప్రతీ విద్యార్థి భారత రాజ్యాంగం నిర్వహించే ఎన్నికల ఓటింగ్‌పై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ రాజారెడ్డి అన్నారు. సదాశివనగర్ ఆదర్శపాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు నమూనా ఓటింగ్ విధానంపై అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పిల్లల్లో జాతీయ, ప్రాంతీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ఎలా నిర్ణయించబడుతారని వివరించినట్లు తెలిపారు. పోలింగ్ ఆఫీసర్స్, ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, పార్టీ ఏజెంట్లుగా ఎవరుంటారనేది వివరించారు.

మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి



నర్సరీ పరిశీలిస్తున్న ఎంపీడీవో

దోమకొండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): నర్సరీలలో పెంచుతున్న మొక్కల పెంపకంలో జాగ్రత్తలు వహించాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంచనూర్, దోమకొండ గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల వెంట అవెన్యూ ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసు కోవాలన్నారు. మొక్కల చుట్టూ చెత్త, పొదలను తొలగించి ట్రీగార్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో రజని, టీఏలు లింగం, రాజేశ్వర్, కార్యదర్శులు యాదగిరి, శ్రీనివాస్, ఎఫ్ఏలు ఉన్నారు.



ఉత్సవానికి హాజరైన భక్తులు, గ్రామస్థులు



ఉత్సవాలకు హాజరైన మాజీ ఆర్టీసీ చైర్మన్‌ను సత్కరిస్తున్న యాదవ సంఘం సభ్యులు

వైభవంగా మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

తాడ్వాయి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రహ్మాజివాడి గ్రామంలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో అండగా వాతావరణం నెలకొంది. గ్రామమంతా ఆరు రోజుల పాటు నియమ నిష్ఠలతో మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన, మల్లికార్జున స్వామి కళ్యాణం, వివిధ కార్యక్రమాలను ఆరు రోజుల పాటు నిర్వహించనున్నట్లు గ్రామస్థులు యాదవ సంఘం సభ్యులు తెలిపారు. వచ్చిన భక్తులకు ఫైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు ముఖ్య అతిథిగా మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు యాదవ సంఘం సభ్యులు వచ్చిన అతిథులకు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

ఆయుర్వేద వైద్యురాలికి అంతర్జాతీయ గుర్తింపు

రామారెడ్డి, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డికి చెందిన ఆయుర్వేద వైద్యురాలికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. భారతదేశంలో మొదటిసారి జరిగిన 8వ అంతర్జాతీయ ఆయుర్వేదంలో కాలేయ వ్యాధులకు సంబంధించిన రీసెర్చ్ స్టడీపై ప్రొఫెసర్ డాక్టర్ అస్మిత వేలే, డైరెక్టర్ రీసెర్చ్ డీపీ యూ పూణే చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసాపత్రాన్ని అందుకున్న కామారెడ్డి జిల్లా రామారెడ్డి ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ చైతన్య రామవత్ ఎం.డి.ఆయుర్వేదిక్, సిబ్బంది తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.

నేటి నుంచి ఎల్లమ్మ ఆలయ జాతర

భిక్కనూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని సిద్ధరామేశ్వర ఆలయానికి వెళ్లే దారిలో కొలువుదీరిన శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయ 49వ వార్షికోత్సవం (జాతర) శనివారం నుంచి నిర్వహిస్తున్నట్లు భిక్కనూరు గౌడసంఘం ప్రతినిధులు తెలిపారు. మొదటిరోజు శనివారం అఖండ దీపారాధన, స్వస్తి పుణ్యాహవాచనం, కాటమయ్యను ఎదర్కొనుట, 9న అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, ఎడ్లబండ్ల ఊరేగింపు, 10న సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, గ్రామదేవత లకు బోనాలు, 11న మంగళవారం అమ్మవారి కల్యాణం, అమ్మవారికి బోనాలు, 12న బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని వెల్లడించారు.



ఆలయంలోని అమ్మవారి విగ్రహం

కోరలు చాస్తున్న కల్తీకల్లు
(5వ పేజీ తరువాయి)

దాడులు చేయడం, అరవడం లాంటివి చేస్తుండడంతోపాటు చెప్పపెట్టకుండా ఎక్కడికో వెళ్లిపోయి కుటుంబీకులను నానా అవస్థలకు గురిచేస్తున్నారనేది జగమెరిగిన సత్యం. ఇలాంటి వారిని బయట ప్రాంతాలకు తీసుకెళ్లే సమయంలో కల్లును డబ్బాలలో తీసుకుని పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. అనుకొని ఘటనలలో శరీరంలో ఏదైనా అవయవానికి దెబ్బతగిలి ఆసుపత్రులలో ఉంటే ఇకవారి వింత చేష్టలు వర్ణానీతం. ఇటీవల కామారెడ్డి జీజీహెచ్ ఆసుపత్రిలో సైతం కల్లుకు బానిసై ఆసుపత్రిలోచికిత్స పొందుతున్న ఓ వ్యక్తి ఐసీయూలో ఉన్న కత్తెరతో హల్‌చల్ సృష్టించడంతో ఎవరిపై దాడి చేస్తాడోనని సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. ఇలా రోజుకు కనీసం ఒకరైనా వింత చేష్టలు చేస్తుండడంతో వైద్య సిబ్బంది చికిత్సలు అందించలేకపోతున్నారు.

కల్తీ కల్లు తయారీ దారులపై ఎక్సైజ్‌శాఖ నిఘా కరువు!

జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో కల్తీ కలు తయారు చేస్తూ విక్రయిస్తున్న వారిపై ఎక్సైజ్‌శాఖ చూసీచూడనట్లు వ్యవహరిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయా మండలాల్లో మత్తిచ్చే కల్తీ కలు ఎక్కడ విక్రయిస్తారో ఇట్టే ప్రజలు చెప్పేస్తుంటే ఎక్సైజ్ శాఖ అధికారులకు మాత్రం ఎక్కడ అలాంటి ఆనవాళ్లు కనిపించకపోవడం వింతగా ఉందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు సిబ్బంది మత్తిచ్చే కల్తీకల్లుపై ఏదైన ఫిర్యాదు వస్తే ఫిర్యాదు చేసిన వ్యాపారుల దుకాణాలపై తనిఖీలు వస్తున్నామని చెప్పడం చేస్తుండడం లేదంటే మత్తు కలుపని కల్లును శాంపిల్ కోసం ఉంచడం లాంటివి చేయాలని సూచిస్తుండడంతో తనిఖీల సమయంలో సేకరించిన కల్లులో ఎలాంటి మత్తు పదార్థాలు లేవని ల్యాబ్ రిపోర్టులు వస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కొందరు యువకులు మధ్యాహ్నం నుంచి రాత్రివరకు కల్తీ కల్లు తాగి ఇండ్లలో బీభత్సం సృష్టిస్తున్నారని ఆయా ప్రాంతాలలోని మహిళలు వారి భవిష్యత్తు, ఆరోగ్యం ఏమైపోతుందోనని ఆవేదన చెందుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులైన ఒక ప్రత్యేక టీంను ఏర్పాటుచేసి ఏకకాలంలో ఆయా మండలాల్లో మత్తుకలిగించే కల్తీ కల్లును విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు నిర్వహిస్తే అటు వారి మత్తు సామ్రాజ్యం.. ఇటు నిర్లక్ష్యం వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలకు హాని కలుగుతున్న పట్టించుకొని కొందరు అధికారులు, సిబ్బంది పనితనం ఇట్టే తెలిసిపోవడంతో పాటు ప్రజల ఆరోగ్యాలకు మేలు చేకుర్చినవారవుతారు.



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల పరిశీలన

పెద్దకొడప్‌గల్, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): పెద్దకొడప్‌గల్ మండలకేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటినిర్మాణ పనులను శుక్రవారం ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతీ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ ఇంటినిర్మాణం రూ.5లక్షలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ మోడల్ ఇల్లు ఏ విధంగా అయితే నిర్మాణం అవుతుందో అదేవిధంగా రానున్న రోజుల్లో లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేసుకోవాలని సూచించారు. పనులను తొందరగా పూర్తిచేసి ఇందిరమ్మ మోడల్‌ఇంటిని అందుబాటులోకి తీసుకవస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జాతకాల పేరుతో ప్రజలను భయపెట్టిన ఐదుగురి బైండోవర్



కోమట్‌పల్లిలో జాతకాల పేరుతో భయపెట్టిన వ్యక్తులు

లింగంపేట, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోమట్‌పల్లిలో శుక్రవారం ఉదయం జాతకాల పేరిట ప్రజలను భయపెడుతూ అనుమానాస్పదంగా తిరిగిన ఐదుగురు వ్యక్తులను గ్రామస్థులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. వారిని పోలీసులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. సిరిసిల్లా ప్రాంతానికి చెందిన ఐదుగురు వ్యక్తులు బోనాల్ సంతోష్, అశోక్, ప్రవీణ్, అంజయ్య, శంకర్‌లు మండలంలోని కోమట్‌పల్లికి చేరుకుని గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కొందరి ఇళ్ల వద్దకు చేరుకుని ఇంటికి వాస్తులేదని, ఇలా ఉంటే మంచిది కాదని, ఇతరాత్ర కారణాలు చెబుతూ తాయత్తులు కట్టకపోతే కుటంబంలో ఒకరి చనిపోతారంటూ గ్రామస్థులను భయాందోళనకు గురిచేయడంతో గ్రామస్థులు కొందరు కలిసి వారిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో వారు సిరిసిల్లా ప్రాంతానికి చెందినవారని వారి వృత్తి భిక్షాటన చేస్తూ తాయత్తులు కట్టడమేనని తెలిపారు. సిరిసిల్లా ప్రాంతానికి చెందిన పెద్దమనుషులు వచ్చి చెప్పడంతోపాటు కోమట్‌పల్లి గ్రామస్థులకు క్షమాపణలు చెప్పడంతో పోలీసులు ఐదుగురిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఏఎస్సై ప్రకాశ్ తెలిపారు.

న్యూసెన్స్ కేసులో ఇద్దరు..

మద్నూర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : మద్యం తాగి డయల్ 100కు ఫోన్ చేసి న్యూసెన్స్ చేసిన ఇద్దరు వ్యక్తులను బైండోవర్ చేశామని ఎస్సై విజయకొండ తెలిపారు. మద్నూర్ గ్రామానికి చెందిన వడ్డే గజానంద్, అవార్ గంగాధర్ అనే ఇద్దరు వ్యక్తులు అతిగా మద్యం సేవించి డయల్ 100కు ఫోన్ చేస్తూ న్యూసెన్స్ చేయడంతో వారిద్దరినీ మద్నూర్ తహసీల్దార్ ముజీబ్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని వెల్లడించారు. మద్యం తాగి డయల్ వందకు ఫోన్ చేసి న్యూసెన్స్ చేసి వ్యక్తులపై ఇలాగే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

● పోలీసుల సాయం కోసం డయల్ 100

శాంతి భద్రతల సమస్యలతో పాటు దొంగలు వచ్చిన, రోడ్డుపై ప్రమాదం జరిగిన, ఏదైనా విపసత్కర పరిస్థితులు ఎదురైన వెంటనే డయల్ 100కు ఫోన్ చేస్తే సమీప పోలీస్‌స్టేషన్ నుంచి పోలీసులు సకాలంలో చేరుకుని ఆదుకుంటారని ఎస్సై విజయ్ కొండ వెల్లడించారు. అంతేగాని న్యూసెన్స్‌గా ఫోన్ చేస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.